

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 15 జులై 2025 పేజీలు 8


# రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సాన్నితం కల్పిస్తూ రమ్య మంత్రి మండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం
- ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది
- సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేష న్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్కు ఆమోదం తెలిపింది, దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సిబ్బంది శిక్షణ, పోలింగ్‌కేంద్రాల గ్రామ పంచాయితీ కార్యాలయము సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ ఎంపిక పూర్తి చేసింది. ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల వున ర్విభజనతో ముగిసింది. 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 ఎంపీటీసీ, 585 అడ్పిటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ముందుగా ఎంపీటీసీ, అడ్బిటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్ధం కీలక నిర్ణయం తీసుకుంది. జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు అనే కాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి మించకుండా. ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కొత్త సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు, అలాగే మండల పరిషత్లలో ఎంపీటీసీ స్థానాలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ నిర్ణయంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండగా.. ఈ పెంపు బీసీల ఆశయాలకు అనుగుణంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ జారీకి నిర్ణయించడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఈ ఆర్డినెన్స్ ఆధారంగా పంచాయతీ రాజ్ శాఖ త్వరలో రిజర్వేషన్లపై ఉత్తర్వులు జారీ చేయనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీలు, మండల పరిషత్లు, జిల్లా పరిషత్లకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు, పోలింగ్ కేంద్రాలను కూడా ఎంపిక చేసింది. ప్రతి మండలంలో అయిదేసి ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన ప్రక్రియ గురువారంతో ముగిసింది. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ స్థానాలు), 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ముందుగా నిర్వహించి.. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఎన్నికల ప్రక్రియను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు, ఈ ఎన్నికలు స్థానిక స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత సమతుల్యం చేయనున్నాయి. పంచాయతీ ఎన్నికల అంశంపై హైకోర్టు నెలాఖరులోపు రిజర్వేషన్స్ ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటినీ చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ నియమించింది. రాష్ట్ర ప్రణాళిక విభాగం అధ్వర్యంలో కుల గణన చేపట్టింది. వీటి ఆధారంగానే అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదం చేసుకుంది. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానించింది.

మిగతా 2లో

# నత్తకు మేనత్త...!

- నత్తతో పోటీపడుతున్న మోజర్ల టు బుర్ర వాగు బ్రిడ్జిల నిర్మాణపు పనులు
- 4 బ్రిడ్జిల నిర్మాణానికి రూ : 10 కోట్లు మంజూరు
- నిర్లక్ష్యంగా పనులు చేస్తున్న మెగా కన్స్ట్రక్షన్ కంపెనీ
- ఈ నెలతో పూర్తికానున్న గడువు
- నాలుగింటిలో ఒకటి కూడా పూర్తికాని పనుల పురోగతి
- బైపాస్ రోడ్డుతో ఇబ్బందులకు గురవుతున్న మండల ప్రజలు





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మోజర్ల నుండి బుర్రవాగు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో నాలుగు హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణా పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. మోజర్ల బుర్ర వాగు మధ్యలో వరద నీటి కారణంగా తరచుగా ఏర్పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రూ : 10 కోట్లను మంజూరు చేసింది. ఈ పనులకు జనవరిలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి భూమి పూజ చేశారు. ఈనెల చివరి వారం లోపు పనులను పూర్తి చేయాలి కానీ నేటికీ ఒక బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తికాలేదు ప్రభుత్వం ఒక్కో బ్రిడ్జి నిర్మాణానికి రెండున్నర కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ నిధులతో జులై నాటికి నాలుగు బ్రిడ్జిల నిర్మాణాన్ని పూర్తి చేయాలని పక్కాగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఈ పనులను ఆన్లైన్ టెండర్ ద్వారా పనులను దక్కించుకున్న నల్గొండ జిల్లాకు చెందిన మెగా కన్స్ట్రక్షన్ కంపెనీ 2 బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టి నేటికీ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పెద్దమందడి మండల కేంద్రంతోపాటు వనపర్తి జిల్లా కేంద్రానికి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు డైవర్షన్ కు సంబంధించి ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి నెలకొంది. ఆర్ అండ్ బి అధికారులు బ్రిడ్జిల నిర్మాణాన్ని వేగవంతంగా కాంట్రాక్టర్‌తో పనిచేయాల్సింది పోయి కాంట్రాక్టర్‌కు వంత పాడుతున్నారు. వారు వేరొక చోట పనిచేశారు. బిల్లులు సరిగా కావడం లేదు. అందుకే పనులు ఆపేశారు. అంటూ ఆర్అండ్‌బి అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని కవర్ చేస్తున్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందించి బ్రిడ్జిల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి/ షాదీ మూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- త్వరలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ






**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం సంబంధించిన వివిధ గ్రామానికి, టౌన్ చెందిన కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది. 678 మంది ఆడపడుచులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా లక్ష 116 రూపాయలను అందించడం జరుగుతుంది. కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది గతంలో గ్రామాలలో గత నాయకులు సరిగ్గా పట్టించుకున్న పాపాన పోలేదు కానీ నేను గెలిచినప్పటి నుండి ప్రతి గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది గద్వాల నియోజకవర్గం వైద్యరంగం అభివృద్ధి చెందాలని అహర్నిశలు కృషి చేయడం జరిగింది ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వాలతో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. మెడికల్ కాలేజ్ ,నర్సింగ్ కాలేజ్, 300 పడకల హాస్పిటల్, సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందాలని నెట్టెంపాడు ర్యాలంపాడు రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంచే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

మిగతా 2లో




సూర్య
www.suryaa.com
మంగళవారం
15 జులై 2025

## జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు నామినేషన్ల గడువు పొడగింపు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక జాతీయ ఉపాధ్యాయ అవార్డులు 2025 కు స్వీయ నామినేషన్లు ఆహ్వానించబడుచున్నాయి.జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల జీవితాలను మార్చే అసాధారణ ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఈ అవార్డుతో భారత రాష్ట్రపతి చే ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ఉపాధ్యాయ దినోత్సవం రోజు జరిగే ఉత్సవంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించుకునే గొప్ప అవకాశాన్ని సద్వినియోగం కుందామని, అర్హులైన ఉత్తమ ఉపాధ్యాయులను దేశవ్యాప్తంగా గుర్తించే ప్రక్రియ ప్రారంభమైనదని ,కావున అర్హతలు ఉన్న అందరూ ఉపాధ్యాయులు స్వీయ నామినేషన్లు ఆన్లైన్ ద్వారా సమర్పించాలని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.నామినేషన్లకు అర్హతలు కనీసం పదేళ్ల సర్వీసు ఉన్న రెగ్యులర్ ఉపాధ్యాయులు మరియు పాఠశాల ఆధిపతులు మాత్రమే అర్హులు . గుర్తింపు పొందిన ప్రాథమిక /మాధ్యమిక/ ఉన్నత /ఉన్నత మాధ్యమిక పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల అధిపతులు అర్హులు. రాష్ట్ర ప్రభుత్వం /కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలన ద్వారా నిర్వహించబడే పాఠశాలలు, స్థానిక సంస్థల ద్వారా నిర్వహించే పాఠశాలలు, రాష్ట్ర/ కేంద్ర బోర్డులలో అనుబంధంగా ఉన్న పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాల అధిపతులు అర్హులు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, సైనిక పాఠశాలలు, ఏకలవ్య మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధిపతులు, సి బి ఎస్ సి/ సి ఐ ఎస్ సి ఈ కి అనుబంధంగా ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ అర్హులు.పదవీ విరమణ చేసిన వారు వీటికి అర్హులు కారు, కానీ క్యాలెండర్ సంవత్సరంలో కొంత భాగం( కనీసం నాలుగు నెలలు )సేవలందించిన ఉపాధ్యాయులు అన్ని ఇతర షరతులను నెరవేర్చినట్లైతే వారు అర్హులుగా పరిగణించబడతారు.విద్యా నిర్వహకులు, విద్య ఇన్స్పెక్టర్లు మరియు శిక్షణ సంస్థల సిబ్బంది ఈ అవార్డుకు అర్హులు కారు. నామినేషన్ల స్వీకరణకు తేదీలు- ఉపాధ్యాయులు స్వీయనామినేషన్లు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ 14 జూలై నుండి 17 జూలై 2025 వరకు పొడిగించబడింది. నామినేషన్ల తుది సమర్పణకు చివరి తేదీ 16 జూలై నుంచి 25 జూలై 2025 వరకు పొడిగించబడింది. కావున జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ తమ అర్హతలను బట్టి ఆన్లైన్లో స్వీయ నామినేషన్లు సమర్పించవలసిందిగా కోరుచున్నాను. నామినేషన్ల సమర్పణకును క్రింది వెబ్సైట్ ద్వారా సమర్పించవచ్చు. https://nationalawardstoteachers.education.gov.in

## జిఎల్ఐ కెనాల్ కాల్వగట్లను పునరుద్ధరించాలి

**- కోతకు గురైన కాలువగట్లకు మరమ్మత్తులు చేయాలి**

**- మంగనూరు రైతుల బాట కష్టాలను తీర్చాలి**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు వనపర్తి జిల్లా కలెక్టరేట్ కి మంగనూరు గ్రామ రైతులు రాకపోకలకు ఇబ్బంది అవుతుందని కోతకు గురైన జిఎల్ఐ కెనాల్ కాలువగట్లను మరమ్మత్తు చేయాలని సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగనూరు గ్రామం నుండి గణపురం కు వచ్చినటువంటి జిఎల్ఐ కెనాల్ రెండు వైపులా రోడ్లు ఒక్కోచోట 10 ఫీట్ల నుండి 15,20 ఫీట్ల వరకు కోతకు గురై ఆ కాలువ చుట్టుపక్కల ఉండే రైతులు పొలాలకు వెళ్లేందుకు రాకుండా పొలాలు సాగు చేసేందుకు వీలు లేకుండా ఉంది ఈ సమస్య దాదాపు 200 ఎకరాలకు దారి లేకుండా రాకపోకలు బంధు అయి రైతులు తమ పొలాలను సాగు చేసుకోవడానికి ఈ కాల్వగట్ల కోతలుపెద్ద సమస్యగా మారాయి గతంలో ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన వాళ్ళు పట్టించుకోవడం లేదు. కాబట్టి ఈ సమస్యను వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాము. ఇప్పటికైనా అధికారులు మా రైతుల బాధలను అర్థం చేసుకొని తక్షణమే స్పందించి మా సమస్యను పరిష్కారం చేయాలని పేద రైతులము వేడుకుంటా ఉన్నాం. ఈ కార్యక్రమంలో మంగనూరు రైతులు, గద్వాల శివారెడ్డి, అల్వాల కురుమూర్తి గౌడ్, ఎం నరసింహ చారి,ఏ మధు గౌడు, అల్వాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ

(మొదటి పేజీ తరువాయి)

బీసీల రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్గా. జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్గా పరిగణిస్తారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో చేయాల్సిన సవరణలకు అవసరమైన చర్యలు చేపడుతుంది ప్రభుత్వం

## నాణ్యతకు బీఐఎస్‌నిదర్శనం - స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గాంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వస్తువుల కొను గోలు విషయంలో భారత ప్రామాణిక సంస్థ బీఐఎస్ నాణ్యతకు నిదర్శనమని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ తన్నీరు రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఇంజనీరింగ్ శాఖలైన ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ తదితర శాఖలు ఒకే రకమైన నాణ్యత ఉన్న వస్తువులను దేశ వ్యాప్తంగా వినియోగిస్తున్నందున, జిల్లాలో కూడా అవే ప్రమాణాలు పాటించాల న్నారు. డ్రిప్ ఇరిగేషన్ పైపులు, ఎరువులు, క్రిమిసంహారక మందుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్త్రీశిశు సంక్షేమశాఖ, ఇతర సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారం, పాల ఉత్పత్తులు నాణ్యతగా ఉండాలన్నారు. ఆహార పదార్థాలు, ఇతర ఉత్పత్తి రంగాల నుం చి టెండర్లు కోరే విషయంలో నాణ్యత ప్రమాణాలను పేర్కొనాల న్నారు. సంక్షేమ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులకు ఇండియన్ స్టాండర్డ్స్‌పై సర్క్యులర్ జారీ చేయాలని ఆదేశించారు. బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ తన్నీరు రాకేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులైనా కంప్యూటర్స్, ప్రింటర్స్, ఏసీ, కూలర్స్, ఫ్యాన్ల విషయంలో విధిగా ఐ.ఎస్.ఐ ప్రమాణాలు ఉన్న వాటిని కొనుగోలు చేసి విద్యుత్ ఆదా చేయవచ్చు న్నారు. బంగారం కొనేట ప్పుడు హాల్ మార్క్ ఉందా ? లేదా చూడాలని తెలిపారు. గంటపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీఐఎస్ ప్రమాణాలపై ఆయన అవ గాహన కల్పించారు. సమా వేశంలో అభిసాయి ఇట్ట, జెడ్పి సీఈవో శైలేష్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, డిఏఓ జాన్ సుధాకర్, డిఇఓ గోవింద రాజులు, హౌసింగ్ పీ డీ శంక ర్ నాయక్, డిపిఓ సుధాకర్ రెడ్డి, డిఐఈఓ సుదర్శన్, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, వైద్యాధికారులు శైలజా మల్లికార్జున్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### - జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి రజని




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు గురువారం పెద్దమందడి మండలంలోని గిరిజనుల సంక్షేమ వసతి గృహంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్‌ను నిర్మూలించడంలో భాగంగా విద్యార్థులతో కూడిన ప్రహరీక్లబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో డ్రగ్స్ తీసుకోమని డ్రగ్స్‌ను నిర్మూలించడంలో బాధ్యత వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన డ్రగ్స్ వ్యతిరేక లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌పై వ్యతిరేకతను తెలియజేశారు. కార్యక్రమం లో ప్యానల్ అడ్వకేట్స్ ఉత్తరయ్య, కృష్ణయ్య, సైకాలజిస్ట్ పుష్పలత, ఎం.ఈ.ఓ విష్ణు, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, జల్వాని, గాయత్రి, పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## నేడు దేవరకద్ర మండలంలో ఎమ్మెల్యే జిఎంఆర్ వివిధ అభివృద్ధి పనులపై పర్యటన

**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి ఆయకట్టు పంట పొలాలకు నారాయణ.పేట్.ఎమ్మెల్యే. పర్ణిక రెడ్డి. దేవరకద్ర.ఎమ్మెల్యే జిఎంఆర్.మధుసూదన్ రెడ్డి.లు.కలిసి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేస్తారు . అనంతరం అటు నుండి.11:00 .గంటలకు దేవరకద్ర మండలం గురకొండ గ్రామంలో బి సి కమ్యూనిటీ హాల్, పంచాయతీ భవనం మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.2. ఉదయం 12:00 గంటలకు దేవరకద్ర మండలం గద్దె గూడెం గ్రామంలో ఊర చెరువు మరమ్మతుల శంకుస్థాపన మరియు నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం,అంగన్వాడి భవనం మరియు మహిళా సంఘం భవనం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇలా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పర్యటన చేపట్టనున్నారని స్థానిక మండల అధ్యక్షులు అంజలి రెడ్డి తెలిపారు. కావున దేవరకద్ర మండల నాయకులు కార్యకర్తలు. ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నామని వారు అన్నారు.

## కళ్యాణ లక్ష్మి/ షాదీ మూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం వాటిపై ప్రత్యేక దృష్టి తో త్వరగా పనులను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాలుగు టీఎంసీల నీళ్లు నిలువ ఉంచే విధంగా ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. వాటి ద్వారా గట్టి ఎత్తిపోతల పథకము కూడా త్వరగా నిర్మాణము చేసుకొని రైతులకు రెండు పంటలకు నా వంతు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి మొదటి విడతలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ముఖ్యమంత్రి ప్రారంభించడం జరుగుతుంది. రెండు మూడు రోజుల్లో అన్ని గ్రామాలలో రేషన్ కార్డులు కూడా పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ, సన్న బియ్యము, మహిళలకు ఉచిత ప్రయాణం 500 గ్యాస్ సిలిండర్, వంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల చెప్పిన ప్రకారం ఒక దానికో తర్వాత ఒకటి నెరవేరుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. మీరందరి ఆశీర్వాదంతో నేను రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. కాబట్టి ప్రజలకు మేలు చేయాలని అభివృద్ధిని కొనసాగించాలని. సంక్షేమ పథకాలు మీ అందరికీ అందించాలని అధికార పార్టీకి మద్దతు తెలపడం జరిగింది. అధికార పార్టీలో భాగస్వామ్యం సంక్షేమ పథకాలు నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఉంటుందని అభివృద్ధికార పార్టీకి మద్దతు తెలిపి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాలలో ప్రతి ఒక్కరు మేము బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, ,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, విక్రమ్ సింహారెడ్డి, చక్రం రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఉరుకుందు, వెంకన్న, గోవిందు , పిఎసిఎస్ ఛైర్మన్ లు తిమ్మారెడ్డి, వెంకటేష్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ లు ప్రతాప్ గౌడ్, విజయ్ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ లు రామకృష్ణ నాయుడు వీరన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ విష్ణు,సింగల్ విండో డైరెక్టర్, రఘు కుమార్ శెట్టి, ఆలయం కమిటీ డైరెక్టర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సుల యజమానులు సమస్యల పరిష్కారాని కృషి చేయాలి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సుల యజమానుల సమస్యల పై పోరాడుతామని తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్‌బస్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరా టూర్స్ అండ్ ట్రావెల్స్ కంపెనీ యజమాని కె వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యతము నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రావెల్స్ బస్సు ల రాష్ట్ర బోర్డర్ టాక్స్, ట్రాఫిక్ చాలాన్స్ లతో పాటు పార్కింగ్, గ్రీన్ టాక్స్ సమస్యల పైన పోరాడడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క యజమాని, కంపెనీలో పనిచేసే డ్రైవర్‌ల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రారంభించిన సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో దాదాపు 60 మంది సభ్యత్వాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి కె హరీష్, ఆర్గనైజేషన్ కార్యదర్శి ఏలేటి బాల్ రెడ్డి, వార్ల మధుసూదన్ రెడ్డి,ఎస్ మహేష్, ఎం సంతోష్ చారి, గడ్డంపల్లి.జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలన



**పెద్ద కొత్తపల్లి, (మేజర్ న్యూస్):** సాతాపూర్ గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు కలిసి విద్యుత్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామంలో విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి ప్రథమ ప్రాధాన్యతగా భావించి పనిచేస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం కోసం విద్యుత్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రదీప్ కుమార్, జిల్లా ఏడిఈ మాధవి, కన్స్ట్రక్షన్ ఏఈ గోవర్ధన్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ నారాయణరావు, పల్లి యువసేన నాయకులు ఆరేపల్లి అర్జున్ యాదవ్, కుసుమాకర్ రావు, దొడ రవి, కుందేళ్ళ పద్మ గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి పూలే గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని వెల్టూరు గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే రెసిడెన్సి పాఠశాల విద్యార్థుల కు మండల వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ ,అంటువ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వానాకాలం ఎక్కువగా దోమల నుండి డెంగీ , మలేరియా, మెదడు వాపు వంటి అంటూ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని దానికి ప్రతి ఒక్క విద్యార్థి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రభావతి ,హెల్త్ అసిస్టెంట్ జగదీష్, ఎం ఎల్ హెచ్ పి నవ్య, ఏఎన్ఎం జ్యోతి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ భూమితో పాటు మున్సిపల్ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేసి అక్రమంగా ప్లాట్లను విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకొని భూకబ్జాలను ఆపాలని వీహెచ్ పీ, ఆర్ఎస్ఎస్, హిందు వాహిని ఆధ్వర్యంలో సోమవారం ఎంపీ డీకే. అరుణ కు వినతి పత్రం అందజేశారు. మక్తల్ పట్టణంలోని సర్వే నెంబర్లు 34, 35, 44లో కోట్ల విలువైన స్థలాన్ని కాజేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ భూమిని కాజేసేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమయ్యారని, కానీతాజాగా అధికార బలంతో కబ్జాచేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి. బలరాంరెడ్డి,కర్ని స్వామి, మల్లికార్జున్, భీమ్ రెడ్డి, భీమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంచిగా చదువుకొని సమాజంలో రాణించాలి

- జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గంగారాం
- జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మంచిగా చదివి సమాజంలో గౌరవించబడాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జూనియర్‌రెడ్ క్రాస్‌కోఆర్డినేటర్ గంగారాం, హిందీ పండిత్ కందుకూరి అశోక్ కుమార్లు అన్నారు. సోమవారం మండలం పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాల పరిధిలోని తండాల ప్రాథమిక పాఠశాలతో పాటు స్థానిక ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ పాఠశాలల పేద విద్యార్థులకు ఇండి యన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్‌వారి సౌజన్యంతో సోమవారం ఉచితంగా నోట్ పుస్తకాలను 400 మంది విద్యార్థులకు అందించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ గంగా రం పాఠశాల హిందీ పండిట్ కందుకూరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. గంగారం కాంప్లెక్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద విద్యార్థులు కాబట్టి రెడ్ క్రాస్ లాంటి సంస్థల సహకారం అందిపుచ్చుకొని ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం పట్ల అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారాం ప్రకాశ్, రత్నశేఖర్ మహమ్మద్ రాజప్పకోములయ్య శ్రీకాంత్ పీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి గౌడ్ హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కే పవన్ కుమార్ - పీడీఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి వినతి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యు నాయకులు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే పవన్ కుమార్. మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా ప్రగతికి సంబంధించి క్రింది అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని 1.ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, పురుష/మహిళా శౌచాలయాలు (స్కావెంజర్లు), సురక్షిత త్రాగునీటి వసతి, లైటింగ్ సదుపాయాలు, డెస్కులు మరియు బల్లలు వంటి మౌలిక వసతులు కల్పించాలి. 2.ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి. వారికి ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. 3.పాఠశాలల్లో అధిక ధరలకు పుస్తకాలు, నోటుబుక్కు, బ్యాగులు, బెల్టులు లాంటి వస్తువుల అమ్మకాన్ని నియంత్రించాలి. విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించాలి. 4.అనుమతులు లేకుండా అకాడమీ పేరుతో నడుస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలు పై కఠిన చర్యలు తీసుకోవాలి. 5.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన మరియు బోధనేతర సిబ్బందిని తక్షణమే నియమించాలి. 6.సంక్షేమ హాస్టల్స్ ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిని శాశ్వతమైన సొంత భవనాలుగా అభివృద్ధి చేయాలి. 7.హాస్టళ్లలో పౌష్టికాహారం, ఆరోగ్యపరమైన వాతావరణం, మరియు తగిన మానసిక మద్దతు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేయాలి. 8.కళాశాల స్థాయిలో విద్యార్థులకు ఉద్యోగావ కాశాలు, కెరీర్ గైడెన్స్, మరియు టెక్నికల్ స్కిల్స్ ట్రైనింగ్ కార్యక్రమాలను ప్రారంభించాలి. 9.జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఉపయోగపడే చదువుకోడానికి గ్రంథాలయాలు (లైబ్రరీలు), ఇంటర్నెట్ యాక్సెస్ సెంటర్లు, మరియు ఒదిగిన చదువు గదులు ఏర్పాటు చేయాలి. 10.దివ్యాంగ విద్యార్థుల కు ప్రత్యేక వసతులు (రాంపులు, స్పెషల్ బెడ్స్, అంగవైకల్య బస్సులు) అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ అంశాలపై స్పందిస్తూ మీ విభాగం నుండి తక్షణమే చర్యలు తీసుకుని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో శివ,అనిల్, నాగరాజు,నిఖిల్,రాజు తిమ్మప్ప పాల్గొన్నారు

## కామిక్ పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతపెంపొందిస్తాయి: ఏఎంఓ విద్యాసాగర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొంది స్తాయనీ ఏ ఎం ఓ విద్యాసా గర్ అన్నారు.సోమవారం స్థానిక బాలి కల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీఈఆర్టీ పాపులేషన్ సెల్‌ఆదేశాల మేరకు కామిక్ రైటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అందులోమొదటి బహుమతి పిఎం జెడ్పీ హైస్కూల్ కోట కొండ విద్యార్థి బి.సింధు రెండవ బహుమతి జెడ్పీ ఎచ్ ఎస్ జాజపూర్ విద్యార్థి కృష్ణవేణి,మూడో బహుమతి మార్కెట్ లేను పాఠశాల విద్యార్థి శివలీల పొందారు. మొదటి బహుమతికి 500 రూపాయలు, రెండవ బహు మతికి 300 రూపాయలు, 3వ బహుమతికి 200 రూపాయలు చొప్పున నగదు బహుమతితో పాటుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ సమా జంలో నేటి విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తమ చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్య పరచాలని తెలియజేశారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వెనక గల ఉద్దేశం అదే అన్నారు. ఎంఈఓ బాలాజీ, ఎస్ఓ శ్రీనివాస్, డివైఎస్ ఓభాను ప్రకాష్, హెచ్‌ఎం సత్యనారాయణ సింగ్ కనకప్ప పాల్గొన్నారు అలాగే విద్యార్థులు అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## చారకొండ ఎంపీడీవోగా శంకర్ నాయక్ బాధ్యతలు స్వీకరణ



**చారకొండ, మేజర్ న్యూస్,** మండల ఎంపీడీవోగా శంకర్ నాయక్ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న విజయ భాస్కర్ ఈనెల 11న చారకొండ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. మళ్లీ తిరిగి కల్వకుర్తి కార్యాలయానికి వెళ్లారు. వనపర్తి జిల్లా గోపాలపేట మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న శంకర్ నాయక్ బదిలీపై చారకొండ కొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ అయిన 1) ఎస్. భరత్‌కుమార్, 2) ఎస్.శ్రీనివాసరావు, ఇద్దరి తండ్రి ఎస్. నర్సింగ్ రావు, నివాసము : 8-14/91, ఆదర్శనగర్ కాలనీ, మహబూబ్‌నగర్ గార్లు క్రింద తెలుప బడిన ఆస్తిని ఎ.రాజు తండ్రి ఎ.నవరప్ప, నివాసము ఇంటి నెం.1-7-39/ఇ/2, పాత తోట, మహబూబ్‌నగర్ గారి నుండి కొనుగోలు చేయుటకు విక్రయ అగ్రిమెంట్ చేసుకొనినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవ్వరికైనా క్లయిమ్‌లు కానీ, ఆక్షేపణలు / అభ్యంతరములు గాని ఉన్న యెడల (7) ఏడు రోజులలో మా ఆఫీస్ నందు కానీ, మా క్లయింట్స్ అడ్రస్ నందు తెలియజేయగలరు. తర్వాత వచ్చిన క్లయిమ్‌లు, ఆక్షేపణలు / అభ్యంతరములు చెల్లనేరవు.

**ఆస్తి వివరములు:** ప్లాట్ నెం.27, సర్వే నెం.521, వార్డు నెంబరు.14 & బ్లాక్ నెంబరు 3, విస్తీర్ణము 150 చదరపు గజములు, క్రిష్టియన్‌పల్లి, మహబూబ్‌నగర్ పట్టణము.

**హద్దులు :** తూర్పు 25 ఫీట్ల రోడ్, పడమర : ప్లాట్ నెం.14, ఉత్తరము : ప్లాట్ నెం.26, దక్షిణము : ప్లాట్ నెం. 28

సం/-
బెక్కర శ్రీనివాస్ బి.ఎ.,ఎల్.ఎల్.బి.
అడ్వకేట్, మహబూబ్‌నగర్
సెల్ : 9866961659

## క్యాన్సర్ భాధితుని వైద్యం కోసం ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే



**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సోమవారం క్యాన్సర్ బాధితుని కుటుంబానికి సీఎం సహాయ నిధి ఎల్.ఓ.సి అందజేశారు. నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోల్ శ్రీశైలం (42) బ్లడ్ క్యాన్సర్ తో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు శ్రీశైలం కుటుంబం ఇప్పటికే అప్పులు చేయడం జరిగింది. ఇంకా వైద్యం చేయడానికి సరిపడా డబ్బులు లేకపోవడంతో వారు ఉమ్మడి మండల నాయకుడు సత్యశీలా రెడ్డి, వాడల పర్వతాలు, లోడే శ్రీశైలం లకు తెలిపారు. వారందరు కలిసి వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి దృష్టికి తీసుకురాగా,అయన వెంటనే సానుకూలంగా స్పందించి మెరుగైన చికిత్స కొరకు రూ. ఐదు లక్షల విలువగల ఎల్.ఓ.సి చెక్కును మంజూరు చేయించి, సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. బాధితుడి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కుటుంబానికి అండగా నిలిచిన మేఘా రెడ్డికి శ్రీశైలం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలా కొంకి వెంకటేష్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కె.వి నాయుడు, సురేందర్ గౌడ్ ఉన్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**కోడేరు, మేజర్ న్యూస్ :** విద్యాశాఖ నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వచ్చిన ఉచిత నోటు పుస్తకాలను జడ్పీహెచ్ఎస్ ఎత్తం కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే ధ్యేయంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఈశ్వర్, వెంకటస్వామి, రమణయ్య కాంప్లెక్స్ సిఆర్పి సాయికుమార్ ఉన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణిస్తూ, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని ప్రేరణాత్మక వక్త టి. హర్ష కిరణ్ అన్నారు. తెలకపల్లి లోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో ఆ సోమవారం 9,10 తరగతుల విద్యార్థులతో మాట్లాడుతూ చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు ఏదైనా ఒక ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి చదువుతూ రాణించాలని సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ లు కార్తీక్ కుమార్, బాలు, ఉపాధ్యాయులు ఏం డి. పాష, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

### - అభినందించిన మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి, పిడి బాలసుబ్రమణ్యం



**పెద్దకొత్తపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం లోకేష్ నిన్న కల్వకుర్తి లో జరిగిన జిల్లా స్థాయి వన్ కేఎం రన్నింగ్ అథ్లెటిక్స్ లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యార్థులు అతిలేటిక్స్ లో రాణించడం శుభసూచకం అన్నారు. విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న పిడి బాలసుబ్రహ్మణ్యం అభినందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులు లోకేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను అలవాటుగా చేసుకోవాలని, అంతేకాదు పాఠశాల క్రీడా మైదానాన్ని ఎక్కువగా ఉపయోగించుకున్న విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండి లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తారని పేర్కొన్నారు. పిడి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉండే విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తే ఉత్తమ ఫలితాలు తీసుకువస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినికి అభినందనలు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## తెలకపల్లిలో మురుగును తొలగించండి సార్





**తెలకపల్లి మేజర్‌న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో 11వ వార్డులో పేరుకుపోయిన మురుగునీటిని పార దోలాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు, చాలాకాలంగా గ్రామంలోని వివిధ డ్రైనేజీల నుంచి వచ్చే మురుగునీరు ఇల్లా నడుమ పేరుకుపోయి సమస్యగా మారింది. మురుగునీరు ముందుకు వెళ్లకుండా కొందరు ఇలా బేస్మెంట్ల ఎత్తు నిర్మాణాలు చేయడంతో కాలనీలో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర అభ్యంతర కరంగా మారింది, దుర్వాసనలు వెదజల్లుతుండగా, మరోవైపు దోమల బెడద నెలకొంది. ఇప్పటికైనా పేరుకపోయిన మురుగునీటిని బయటకి పంపి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. కాలనీలో మురుగునీరు పేరుకపోవడం వల్ల ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. అదేవిధంగా మండల సముదాయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హనుమాన్ విగ్రహం, కళాశాల అడ్డదారి తదితరచోట్ల మురుగునీరు ఎగసి పారడంతో ప్రధాన రహదారి గుంతల మేమే ప్రమాదకరంగా మారింది. సమస్య ఎంతకు అధికారులకు పట్టకపోవడం, శోచనీయకరంగా మారిందని మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామంలోని శ్రీనివాస్ కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో వివిధ పారిశుద్ధ్య సమస్యల పేరుకుపోయి ప్రజలు అవస్థలు గురవుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకొని మురుగునీటి పారుదల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యాధుల బారిన పడకుండా ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## నాణ్యత గల పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - పోషకాహారలోపాలపై గర్భిణీ స్త్రీలు. బాలింతలకు. అవగాహన కల్పించిన ఉద్యానవన కళాశాల విద్యార్థులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** నాణ్యత కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మోజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టికాహార లోపాలపై అవగాహన కల్పించారు. పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాల, మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్-2)లో నాల్గవరోజుఉద్యాన కళాశాల విద్యార్థులు యన్.యస్.యస్ ఆఫీసర్ కె. భాస్కర్ అధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార లోపాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అసమతుల్య పోషకాలు, పేదరికం, అస్వచ్ఛత ఆహారం, సరైన పోషకాలు తీసుకోకపోవడం, అవగాహన లేకపోవడం అనేవి పోషకాహార లోపాలకు ప్రధాన కారణాలని విద్యార్థులు యన్.అఖిల, తరుణ్, సాయితేజ వివరించారు. అంగన్వాడీ టీచర్లు అరుణ, శారదలు బాలామృతం యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వివరించారు. ప్రతి రోజు తప్పకుండా ఒక గుడ్డును ఆహారంగా తీసుకోవాలని ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ యుగంధర్ సూచించారు. అనంతరం ఇటీవలి కాలంలో మార్కులు తక్కువగా వస్తున్నాయని పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మ హత్యలు చేసుకొని బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు నివారణ కోసమని కళాశాల యన్.యస్. యస్ విద్యార్థులు మోజర్ల గ్రామంలో వీధి వీధి తిరుగుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిరీష, ఆంజనేయులు, ఉద్యాన విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి గుడికి సంబంధించిన భూమి కబ్జాకు గురైనందువలన కలెక్టర్‌కి వినతి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** అల్లంపూర్ మండలం గొందిమల్ల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి గుడికి సంబంధించిన సర్వే నంబర్ 199 మరియు 151 , సర్వే నంబర్లలో కబ్జాకు గురైనందువలన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఎం. సంతోష్‌కి వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మరియు గొందిమల్ల గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఆంజనేయులు స్వామి దేవుని మాన్యం మొత్తం భూమి 28 ఎకరాలు భూమి ఉండేది. 1980-81 సం" లో శ్రీశైలం నీటి మునుపులో పోయినపుడు గొందిమల్ల, గ్రామ ప్రజలకు ఇండ్ల కొరకు సర్వే నెం : 199/-2 లో ఎ.7.01 గుంటల భూమి గ్రామ ప్రజల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇండ్ల నిర్మాణం కోసం గ్రామ ప్రజలకు ఇవ్వడం జరిగింది. అయితే మిగిలన భూమి సర్వేనెం : 199 లో) ఎ. 5 ఎకరములు ఆంజనేయస్వామి పూజారి అయిన కే. జయమ్మ భర్త కేశవయ్య పేరు మీద ఉన్నది. అయితే ఇట్టి మిగులు భూమిని గొందిమల్ల గ్రామానికి చెందిన కొంత మంది రైతులు కబ్జా చేసుకున్నారు ఆ భూమిని ఆక్రమ దారుల నుండి కాపాడి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరే విధంగా చేయగలరని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అసిఫ్ అల్లంపూర్ మండల అధ్యక్షుడు గొందిమల్ల ఈశ్వర్ బిజెపి సీనియర్ నాయకులు మేడికొండ బీం షేన్ రావు గాంజ సాయి,రమేష్, గొంది మల్ల గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

## విద్యార్థుల్లో పఠన సామర్థ్యాలు పెంపొందించాలి

### - మండల విద్యాధికారి నిజాముద్దీన్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో పఠన సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేలా భోధన అందించాలని మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలను ఆయన ఉదయం ప్రార్థన సమయంలో పాల్గొని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డు, రిజిస్టర్లను పరిశీలించారు. 4 ,5 తరగతిలో బోధన తీరును పరిశీలించి తెలుగు, ఆంగ్లంలో విద్యార్థులచేత చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠన సామర్థ్యాలు ఇంకా మెరుగుపరిచేలా నూతన విద్యా ప్రమాణాలతో విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు సూచించారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయిలోనే కనీసం విద్యార్థులు చదవడం, రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్చుకోవడంతో విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి పాటించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి ఆయా తరగతి విద్యార్థుల్లో వారి శక్తి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే. శివరాజ్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు అనిత, అమృత, ప్రియాంక, సౌమ్య, భారతి, సుప్రజ, ఖాసీం ఆలీ, నరేందర్, అశోక్,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## కారు వంగరోడ్డు పక్కన వెలసిన గుంత



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని కారువంగ గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపక్కన నెలకొన్న గుంత వాహనదారులు తదితరులకు ప్రమాదకరంగా మారింది, గతంలో కొందరు స్వార్థపరులు మొరం మట్టిని తరలించడంతో ప్రమాదకరమైన గుంత ఏర్పడింది, ప్రస్తుతం అక్కడ 6 అడుగుల లోతు, 30 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పుతో గుంత ప్రమాదకరంగా మారింది. రోడ్డు పక్కన గుంత వెంట అడ్డుగోడ (సైడ్‌వాల్) నిర్మించి రక్షణ చర్యలు చేపట్టాలని, వాహనదారులు, గ్రామ ప్రజలు, అధికారులను కోరుతున్నారు,

## మురుగు నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు



**కేటిదొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కుచినెర్ల గ్రామంలో రోడ్లపైనే మురుగు నీరు నిల్వ ఉండటంతో గ్రామస్తులు వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. గత కొంతకాలంగా ఇండ్లలో నుంచి వస్తున్న మురుగు నీరు రోడ్లపై పారడంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ప్రధానంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. మురికి నీరు రోడ్డుపై నిల్వ ఉన్న పంచాయతీ సెక్రటరీ పట్టించుకోకపోవడం వారి పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు అని గ్రామస్తులు ఆరోపించారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయండి

- మండల విద్యాధికారి మంజులత
- పిఆర్‌టియు ఆధ్వర్యంలో సన్మానం



**పెద్దమందడి మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారిని మంజులత ఉపాధ్యాయులకు సూచించారు పెద్దమందడి మండల నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మంజులతను శనివారం ఎంఆర్‌సిలో పిఆర్‌టియు తెలంగాణ, పెద్దమందడి మండల శాఖ'తరపున శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టీయు తెలంగాణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్గయ్య, ప్రియ వర్ధన్ రెడ్డి మరియు సంఘ సభ్యులు అయినటువంటి కురుమూర్తి, సూర్య సంజీవ, కృష్ణయ్య, జహంగీర్, రామ్ చందర్, శ్రీనివాసులు తదితరు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని 12వ వార్డులో సోమవారం మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ నిర్వహించారు. అందరు కూడా కాంగ్రెస్‌పార్టీని ఆశీర్వదిస్తున్న ఆనందపడుతున్నారని ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబాబాద్ అన్నారు. ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆలోచనతో ప్రతి పేదవాడు అర్హులైన వారందరి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని 12వ వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగినదని అన్నారు. పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివా సులు మున్సిపల్ కమిషనర్ మురళి,మాజీ ఎంపీపీ రామనాథం, కోఆప్షన్ నెంబర్ రాములు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం రఘురాం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్బూల్, లాలూ యాదవ్,పెరిముల రాజేష్, మారుతి నగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు లక్ష్మణ్,ఆరి ఫ్,శ్రీను నాయక్, శేఖర్ పాల్గొన్నారు.

# నిధులున్న నిర్లక్ష్యమెందుకు?

- రామన్నగట్టు రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోతే ఆందోళన చేపడతాము
- పరిపాలన చేతకాక ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్ :** వనపర్తి మండలం కాశింనగర్ ఎర్రగట్టు తండాకు చెందిన ఏం.నరసింహ, నీలేశ్వర్ ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40మంది కార్యకర్త మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లు వేశామని కానీ ఉన్న సంక్షేమ పథకాలకు కోతలు పెట్టడం,రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ నిర్లక్ష్యం చేయడంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వల్లే అభివృద్ధి సాధ్యం అని పార్టీలో చేరుతున్నాం అని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిమాట్లాడుతూ కాసింనగర్ చుట్టూ పక్కల తండాలు సాగునీటి కోసం పడుతున్న కష్టాలు చూసి కె.సి.ఆర్ ని ఊపించి 3.10.2023రోజు 50కోట్ల రూపాయలు రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ కోసం మంజూరు చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ నిర్మాణ పనులు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేసి రైతులను ఇబ్బంది పెడుతుందని ఆయన విమర్శించారు. వెంటనే ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులతో ప్రజలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాము అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాక సంక్షేమ పథకాలు రైతు భరోసా, రైతు భీమా,రైతు రుణ మాఫీ,ధాన్యంపై బోనస్ ఎగ్గొట్టారని అన్నారు. కె.సి.ఆర్ హయాములో 11విడతలుగా రైతు బంధు 72వేల815కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎకరానికి 15వేలు ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ యువతకు 2లక్షల ఉద్యోగాలు,ఆసరా పింఛన్లు 4వేలు,తులం బంగారం,మహిళలకు 2500అని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మాధవ రెడ్డి, ధర్మా నాయక్, మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ పూర్ నరసింహ రవి ప్రకాష్ రెడ్డి, నరేష్ ఏర్వ.సాయి ప్రసాద్, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల.రాము, గోపాల్ నాయక్, రేవెల్లి రాము సక్రూ నాయక్, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ఎత్తిపోతల పథకంలో రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని భూ నిర్వాషితుల సంఘం జిల్లా అధ్యక్షులు జి వెంకట్రామారెడ్డి డిమాండ్ చేశారు భూ నిర్వాషితుల సంఘం ఆద్వర్యంలో స్థానిక మున్సిపల్ పార్క్ దగ్గర జరిగిన ధర్నా ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం బలవంతంగా రైతులను భయ భ్రాంతులకు గురిచేస్తూ మీకు సంక్షేమ పథకాలు ఇండ్లు,పెన్షన్‌లు, రేషన్ కార్డులు రద్దు చేస్తామని భయపెట్టడం సరైనపద్దతి కాదని విమర్శించారు.ప్రభుత్వం ఎకరం కు పద్నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు చేసి చూయించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఎకరం ధర 30లక్షల నుండి కోటి రూపాయాల వరకు ఉందన్నారు. ప్రభుత్వ బేసిక్ ధర రెండున్నర లక్షల నిర్ణయించడం కరెక్ట్ కాదన్నారు. భూముల ధర నిర్ణయించడం కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం రైతులతో చర్చించి న్యాయమైన పరిహారం ఇచ్చాక భూసేకరణ చేయడానికి పూనుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ జిల్లా కు ప్రాజెక్ట్ మంజూరు అయినందుకు సంతోషం కలిగిన,భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా అధికారులు రైతులనుభయపెట్టి భూములు లాక్కోవాలని చూడడం సరైంది కాదన్నారు.అనాడు యుపిఎ ప్రభుత్వం తెచ్చిన 2013చట్ట ప్రకారం బయటి మార్కెట్ రేటుకు మూడురెట్లు కలిపి ఇవ్వాలని ఉందన్నారు,కాని అధికారులు చట్టాలను పక్కకు పెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం సరైన పద్దతికాదన్నారు కార్యక్రమంలో మాజీవైస్ ఎంపీపీ మహేష్ కుమార్, ధర్మరాజు, కేశవులు, ఎం గోపాల్ రెడ్డి, నారాయణ, లక్ష్మికాంత్, తరుణ్ రెడ్డి, మహేశ్వరి, పద్మమ్మ, మాల నర్శిములు,అంజి, రాజుగౌడ్, బాల్రాం, సంతోష్‌తో పాటు కాట్రేపల్లి, ఏడివల్లి, ఊట్కూర్, సింగారం, జాజాపూర్, దామరగిద్ద, లింగారెడ్డిపల్లి, గడిమునకన్ పల్లి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు 2022 సంబంధించి పెండింగ్లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులుమాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 2022 సంబంధించి పెండింగ్లో ఉన్న ఎ రియర్స్ చెల్లించాలని గతంలో నాలుగు రోజులు నిరవధిక సమ్మెకు పునుకుంటే అప్పుడున్న కమిషనర్ ఇప్పుడున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి హామీతోకార్మిక సంఘం నాయకులతో చర్చించి పెండింగ్లో ఉన్న ఏ రియర్స్ వెంటనే చెల్లిస్తారని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించడం జరిగింది. కానీ ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల సగం మంది కార్మికులకు ఇప్పటికీ పెండింగ్ ఏరియర్స్ రాక వచ్చిన వారికి కూడా సగం సగం రావడం వల్ల కార్మికులు దీన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇస్తే తప్పకుండా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కార్మికులకు ఇవ్వాల్సిన సేఫ్టీ పరికరాలు బూట్లు గ్లౌజులు రైన్ కోట్లు పనిముట్లు ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య కార్మికులు వెంకటేశు బాలస్వామి కృష్ణయ్య కురుమయ్య నరసింహ ఆంజనేయులు సుధాకర్ లక్ష్మి పార్వతి కృష్ణవేణి ఎల్లమ్మ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో పేదోడి సొంతింటికల సాకారం : మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంతో పేదోడి సొంతింటి కల నెరవరుతు న్నదని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్‌సదా శివారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిమాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండలంలోని నెమళ్ళపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లభూమి పూజలకు అతిథిగా పాల్గొన్నారు. ప్రతి సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల నిధులు విడుదల చేస్తామని తెలిపారు. త్వరలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితా విడుదల చేసి అందరికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, రాజు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ చరఖా అవార్డు పొందిన మండికారి బాలాజీ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రతిష్టాత్మక గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ సంస్థాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గాంధీ స్మారక భవన్లో నిర్వహించిన మహాత్మాగాంధీ చరఖా అవార్డుల ఉత్సవంలో నల్లమల ప్రాంతానికి చెందిన కవి చిత్రకారులు మండికారి బాలాజీకి ఈ అవార్డును ప్రధానం చేశారు. ప్రముఖ గాంధేయ వాది ,భూదాన్ నాయకుడు గాంధీ సంస్థల అధినేత గున్నా రాజేందర్ రెడ్డి చేతులమీదుగా మండికారి బాలాజీ ఈ అవార్డును అందుకున్నారు. సామాజిక సాహిత్య సేవా రంగంలో రాణిస్తున్నందున ఈ అవార్డును అందజేశారు వందలాది మహాత్మాగాంధీ విగ్రహాల ప్రదర్శన , వందలాది మంది విద్యార్థినీలతో రాట్నం వడికే ప్రదర్శన, సేంద్రీయ ఎరువులపై అవగాహన కార్యక్రమం మధ్యలో చిన్నారులు సాంప్రదాయ నాట్య ప్రదర్శనల మధ్యన అవార్డులను అందజేశారు కార్యక్రమంలో గాంధీ సంస్థల అధినేత గున్నా రాజేందర్ రెడ్డి , నిర్వాహక కార్యదర్శులు గోపాల్ జీ, ప్రభాకర్, పాల్గొన్నారు. మండికారి బాలాజీ కి అవార్డు రావడంతో అనేకమంది సాహితీ వేత్తలు హర్షం వ్యక్తం చేశారు

## స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

### - రైతులు పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చట్టబద్ధత చేయాలి

### - ఏఐయుకే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము



**మాగనూర్ మేజర్ న్యూస్:** మాగనూర్ కృష్ణ సంయుక్తమండలాల అఖిలభారత ఐక్య రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించరు. కార్యక్రమానికి దిగాఆనంద్అధ్యక్ష వహించరు. ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు రైతులకు తెచ్చిన నూతన జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతుల పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని స్వామినాథ్ సిఫారసును అమలు చేయాలని, రైతులు పండించిన వరి పంట కు కింటాలుకు 500 బోనాల ఇవ్వాలని పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఇంకా చేయలేదన్నారు. వెంటనే రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం అధ్యక్షులు భగవంతు కార్యదర్శి యాదగిరి టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రైతు సంఘం సంయుక్త మండల కార్యదర్శి రాజు పి వై ఎల్ నాయకులు మల్లేష్ గోపాల్ బాలకృష్ణ భూమా నందు కురువ శంకరప్ప పి ఎల్లప్ప వెంకటప్ప పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు

### - సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు నిర్వహించారు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాట్లాడుతూజనహృదయనేత పేద ప్రజల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిలిస్తే పలికే ప్రజా నాయకుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పెద్దలు డాక్టర్ మల్లు రవి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సోమవారం కేక్ కటింగ్ చేసి, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు, వృద్ధులకు, పండ్లు పంపిణి చేసి బాణాసంచా పేల్చి, సంబరాలు అంబరాన్ని అంటే విధంగా మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మొగిలి నిరంజన్,సూర్య బాలగౌడు మాజీ సర్పంచ్, మల్లేపల్లి వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు %వీ౦%. ఫరీద్, గుగ్గిళ్ళ ప్రకాష్, బాలస్వామి,కొమ్ము ఎల్లస్వామి, నాగయ్య గౌడు, వాటర్ లక్ష్మణ్, పరశురాం, అదేవిధంగా హమాలి సంఘం నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం సరైనది కాదు

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అగ్రకుల నాయకులు తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం సరైనది కాదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ అన్నారు.సోమవారం ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పైన ఒక అగ్రకుల నాయకురాలు దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి దాడులకు పాల్పడితే మేము కూడా ప్రతి దాడులకు దిగుతామని హెచ్చరించారు, కుట్రపూరితంగా అహంకారం మదముతో ఇలాంటి దాడులకు పాల్పడితే భవిష్యత్తులో మీకు తగిన బుద్ధి చెబుతామని పెద్దయ్య యాదవ్ హెచ్చరించారు, మాజీ ఎమ్మెల్సీ కవిత తండ్రి కెసిఆర్ పరిపాలన ముగింపు కాగానే తీవ్ర మ నస్థాపం చెంది ఇటువంటి దృచ్చర్లకు పాల్పడుతుందని మండిపడ్డారు, పది సంవత్సరాల పరిపాలనలో బీసీలకు ఏ విధంగా న్యాయం జరిగిందో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు, పది సంవత్సరాల కాలంలో బీసీలను అణచివేసిన రాజకీయ పార్టీ ఏదైనా ఉంది అంటే అది బిఆర్ఎస్ అని చెప్పవచ్చున్నారు. ఈటల రాజేందర్‌ను గులాబీ జెండాకు మేము ఓనర్లమని చెబితే అగ్రకుల ఆది నాయకులు బీసీని పార్టీ నుంచి గెంటేసిన విషయం గుర్తు చేశారు, పది సంవత్సరాలలో గతంలో ఉన్న 34% రిజర్వేషన్ ను 22 శాతానికి కుదించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసి మళ్లీ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం బీసీ జపం చేస్తే బీసీలు నిన్ను నమ్మే స్థితిలో లేరన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని పెద్దయ్య యాదవ్ పేర్కొన్నారు.

## సిపిఆర్ విధానం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గుండెపోటు వచ్చినప్పుడు ప్రాణం రక్షించేందుకు తక్షణం చేయాల్సిన ప్రాథమిక వైద్యం సి.పి.ఆర్ విధానాన్ని ఏ విధంగా చేయాలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిపి ఆర్, క్యాన్సర్, క్షయ, సీజనల్ వ్యాధులు, మధుమేహం, ఆర్.బి.ఎస్.కే పై ప్రోగ్రాం ఆఫీసర్ వారిగా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఈ మధ్య అకస్మాత్తుగా గుండెపోటుతో అకస్మాత్తుగా ప్రాణాలు పోవడం చూస్తున్నామని దీనిని నివారించేందుకు గుండెపోటు వచ్చిన వారి ప్రాణం రక్షించేందుకు అత్యవసర సమయాల్లో నిర్వహించే సి.పి.ఆర్ విధానాన్ని జిల్లాలో సాధ్యమైనంత ఎక్కువమందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ముందుగా అందరూ జిల్లా అధికారులను, పోలీసు సిబ్బందిని, జిమ్ ట్రైనర్ లను, విద్యా శాఖలో పి.ఈ.టి లను, ఆశ వర్కర్లను, ల్యాబ్ టెక్నీషియన్‌లను శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి చూపుకు సంబంధించిన క్యాటర్యాక్ట్ సర్జరీలు చేసేందుకు అవసరమైన వైద్యులు, థియేటర్ అందుబాటులో వచ్చిందని దీనిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంటి వెలుగు ద్వారా జిల్లాలో గుర్తించిన క్యాటర్యాక్ట్ రోగుల జాబితా నుండి రోగులను గుర్తించి వైద్యానికి పంపించే విషాద మెడికల్ ఆఫీసర్లను సూచించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని అందువల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణుల ఏ.ఎన్.సి. నమోదు సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు. జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పకడ్బందీగా తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదు అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి నివేదిక పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, డా. రియాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ గోడ పత్రిక విడుదల చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** తెలంగాణఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక ను జిల్లా కేంద్రం కలెక్టర్ ఛాంబర్లో సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బడి మధ్యలో మానే సిన వారికి, పదవ తరగతి ఫెయిల్ అయ్యి 14 సంవత్స రాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం, 15 సంవత్సరాల నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం లేదా ఇంటర్మీడియట్ మానేసిన వారికి మరియు ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీ డియట్ చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలకు పలు వృత్తి విద్య వ్యాపార రంగాల్లో ఉన్నవారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు వివిధ సంఘ సభ్యులకు, సామాజి కంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు అడ్మిషన్ పొందిన వారికి సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహిస్తా రన్నా రు. సరళమైన సర్వత్రిక విద్యా విధానం, వృత్తి విద్య ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసు కునే అవకాశం కూడా ఉంటుందని ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, ఏవైనా ఐదు సబ్జెక్టులో కోడ్స్ పూర్తి చేయొచ్చని తెలిపారు మహిళలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్ లకు, మాజీ సైనిక ఉద్యోగాల పిల్లలకు ఫీజు రాయితీ కలదని ఇందుకు గరిష్ట వయసు పరిమితి లేద ని అన్నారు అదేవిధంగా ఉల్లాస్ నవభారత సాక్షారత కార్యక్రమం లో భాగంగా జిల్లా లో అవగాహన కల్పించడం జరుగుతుందని కనీసం చదవడం రాయడం అంకెలు గుర్తించడం, కనీస సామర్థ్యా లతో కూడిన లెక్కలు చేయ డం విధానాలతో అక్షరాస్యత కార్యక్రమం అమలు చేయబ డతాయని తెలియజేశారు అందులో భాగంగా బడి మానేసిన విద్యార్థులని గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ చేయించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డా గోవింద రాజు మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కేంద్రాలలో అడ్మిషన్ జరుగుతున్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అడ్మిషన్ కోసం జిల్లాలోని ఆయా సెంటర్లలలో సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎ ఎం ఓ విద్యాసాగర్,మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, డి ఎస్ ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### - మండల విద్యాధికారి పి మురళీకృష్ణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత ఏఐ తో బోధన వల్ల విద్యార్థులలోని అభ్యాసన సామర్థ్యాలను పెంపొందిస్తుందని మండల విద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు.సోమవారం మండల పరిధిలోని ఎదలాపూర్ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ను ప్రారంభించారు.మండలంలోని మిగతా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత ఏఐ తో విద్యాబోధన కొనసాగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు.ఉంద్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ సమావేశాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్, అంగన్వాడీ కార్యకర్త జ్యోతి చంద్ర ,సీఆర్పీలు విజయసింహ, ప్రవీణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోని కే.యల్.ఐ కాలువ ద్వారా సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలి

### - ప్రజావాణిలో పిర్యాదు చేసిన మిడ్జిల్ మండల రైతులు



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని గ్రామాలల్లో తీవ్రవర్షబావ పరిస్థితుల వల్ల, పంటలు ఎండిపోతున్నాయి. వర్షాలు పడక రైతుల పరిస్థితి అగ్యమగోచారంగా ఉన్నదని , అప్పు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర మనోవేదనలో ఉన్నారు. సోమవారం రోజు జరిగిన ప్రజావాణి లో స్థానిక తహసీల్దార్ రాజుకి మండల రైతులు వినతి పత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోని కే.యల్.ఐ కాలువద్వారా సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ యం.పి.డి.ఒ. గీతాంజలి ,మాజీ ఎంపీపీ సుదర్శన్ బరిగెల, మాజీ జడ్పీటీసీ శశిరేఖా బాలు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,జగన్ గౌడ్, వెంకటయ్య, సుకుమార్, నర్సింహా, నాగయ్య, మోహన్, కోట్ల శేఖర్, శ్రీశైలం, జంగయ్య,రవి, సురేష్ కుమార్, మండల పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## బోనస్ ఇవ్వాలని బీజేపీ ధర్నా



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం ధాన్యానికి రూ.500బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో"రైతు లేనిదే రాజ్యం లేదు భోజ్యం లేదు"అనే నినాదంతో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు రెడ్డి హాజరై మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పసుపుల యాదయ్య, రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి,కోశాధికారి రవీందర్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు రమేష్,పాశం నరేందర్, నర్సింలు, సోషల్ మీడియా కన్వీనర్ నరేష్,రాజు యాదవ్, బసవరాజ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో తప్పులపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఉపసర్పంచ్ బొల్లె జగన్



**పెద్దకొత్తపల్లి. (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని మరికల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బొల్లె జగన్ గ్రామంలోని ఓటరు జాబితా పై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఓటర్ లిస్టులో తప్పులను సరిచేయాలని, మరణించిన వ్యక్తులను డిలీట్ చేయాలని, రెండు చోట్ల ఓటరుగా నమోదైన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఎన్నికల అధికారులు తగు చర్యలు తీసుకుని జాబితాను సరి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని లేవదీస్తానని హెచ్చరించారు. రెండు చోట్ల నమోదైన వ్యక్తులు ఇప్పటికైనా ఆలోచన చేసుకుని ఎక్కడ ఉంటారు తేల్చుకొని అక్కడనే ఓటకు నమోదు చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభ్యులలికి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ల చిత్రపటానికి ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపి త్వరలోనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకున్నది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెల్లగొండి వీరన్న. పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్. జిల్లా ఓ బి సి అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య. పోలమోని రామకృష్ణ. టైసన్ రఘు. జంగిడి ఆంజనేయులు.జంగిటి రవికుమార్.తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఆగిన రేషన్ కార్డుల ప్రక్రియ తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**దామర గిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డుల ప్రక్రియ మండల కేంద్రంలో గత 6 రోజుల నుండి ఆపరేటర్ లేక పూర్తిగా రేషన్ కార్డుల సేవలు నిలిపి వేశారు.దీంతో లబ్దిదారులు కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి విసుగు చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే ఆపరేటర్ ను నియమించి రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై తహసీల్దార్ ను మేజర్ న్యూస్ వివరణ కోరగా ఎప్పుడు ఆపరేటర్ వస్తాడనేవిషయం క్లారిటీ లేదని చెప్పడం కొసమెరుపు.

## ఇసుకటిప్పర్ డ్రైవర్‌తో పోలీసుల మంతనాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని మల్లలమ్మ గుడి వద్ద సోమవారం ఇసుక టిప్పర్ వాహన డ్రైవర్‌తో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ రెండు గంటలకు పైగా మంతనాలు నిర్వహించారు, ఇది చూసిన గ్రామస్తులు ఇదేమి తనిఖీ అంటూ పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. టిప్పర్ డ్రైవర్ తో కానిస్టేబుల్ మంతనాలు తీరుపై వివిధ రకాలుగా ఆరోపణ చేశారు. రెండు గంటల పాటు తనిఖీ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. పోలీసుల వైఖరి పట్ల నిరసన వ్యక్తం అయింది. మామూళ్ల కోసమే మంతనాలు నిర్వహించారని ఆరోపించారు. పోలీసుల వైఖరిలో మార్పు రావాలని డిమాండ్ చేశారు.

## బాల్య స్నేహితుని కుటుంబాన్ని ఆదుకున్న మిత్రులు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల గ్రామానికి చెందిన ఆలూరు తిరుపతయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మృతునితో కలిసి చదువుకున్న 1993 -94 పదవ తరగతి మిత్రులు కుటుంబానికి మేము ఉన్నామని కుటుంబాన్ని పరామర్శించి మిత్రులు అందరూ కలిసి 16000 ఆర్థిక సాయం చేసి ,నిత్యవసరాల వస్తువులు అందజేశారు .భవిష్యత్తులో ఏమీ అవసరం ఉన్నా అండగా ఉంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు బాల్య మిత్రులు లక్ష్మీకాంత్ ,శ్రీనివాసులు గౌడ్, నజీర్, కాసిం, మల్లయ్య, డాక్టర్ వెంకటేష్ ,బాలస్వామి, కృష్ణారెడ్డి ,భాస్కర్ రెడ్డి ,ధనంజయ్ ,దిండి కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి ,ఈశ్వర్ ,ప్రసాదు పాల్గొన్నారు

## ఇంచార్జీ ఎంపీడీవోకు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల ఇంచార్జీ ఎంపీడీవోగా విజయలక్ష్మి ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడీవోను కృష్ణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.తాయప్ప మర్యాద పూర్వకంగా కలిసి నోట్ బుక్స్ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు బృందం తస్లీమా పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి

### - బి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేటలో బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్(బి.టి.ఎఫ్) కార్యవర్గ సమావేశానీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది సమావేశంలో విద్యా ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది అనంతరం గాజుల వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించి, ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడుని కేటాయించాలని, 25 సంవత్సరాలు ఒకే క్యాడర్ లో పనిచేసే దుస్థితి విద్యా వ్యవస్థలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, సీనియర్ ఎస్జీటీ లను పి.యస్ హెచ్.యం లుగా, స్కూల్ అసిస్టెంట్ లుగా, సీనియర్ స్కూల్ అసిస్టెంట్‌లను జి.హెచ్.యంలుగా పదోన్నతులు కల్పించాలని, ఎస్టీలకు పదోన్నతుల్లో నష్టం కలిగిస్తున్న అడక్వసి విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో బిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రవిందర్, ఉప్పునుంతల మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భూపతి కుమార్, బల్మూర్ మండలం అధ్యక్షులు రంజిత్, ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్ల ఏర్పాటు



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పురపాలక సంఘం పరిధిలోని సంపల్లి గ్రామ వార్డులో నూతన హైమాస్ట్ లైట్ల ఏర్పాటును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ చేతులమీదుగా నిర్వహించారు. సోమవారం పురపాలక సంఘం పరిధిలోని సంపల్లి గ్రామ పరిధిలో నాలుగు హైమాస్ట్ లైట్లను సుమారు 14 లక్షల రూపాయలతో ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సంపల్లి గ్రామ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనను అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు బెజ్జు రాములు, మండల సీనియర్ నాయకులు నాగులపల్లి నరేందర్, ఆనంద్ రెడ్డి, సంజీవ రెడ్డి, తదితరులున్నారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మన్యం శ్రీరాములు(65) గత కొంతకాలం నుండి మద్యానికి బానిసై ఊర్లో తిరుగు తిరుగుతూ ఇతరులతో కుటుంబానికి మాటలు తెస్తుండడంతో కుటుంబ సభ్యులు మందలిస్తే చెప్పకుండా వెళ్ళిపోయి మళ్ళీ తిరిగి వచ్చేవారని అందులో భాగంగా జూన్ 28న మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులను దుర్భసలాడంతో కుటుంబ సభ్యులు ఇట్లా తాగి తిడితే ఎలా అని అనడంతో జూన్ 29 ఉదయం 5 గంటల సమయంలో ఇంట్లో చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడని అప్పటినుండి ఇప్పటివరకు బంధువుల కుటుంబాలలో, చుట్టుపక్కల గ్రామాలలో ఎంత వెతికినా అతని ఆచూకీ లభించలేదని ఎస్ఐ తెలిపారు. మన్యం శ్రీరాముని కుమారుడు మన్యం రామకృష్ణ సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## ధన్వాడ మండల రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడు చీరాల సుధాకర్ రెడ్డిని సన్మానం చేసిన మిత్రబృందం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** చీరాల సుధాకర్ రెడ్డిని పూలమాలతో మరియు శాలువతో సన్మానము చేసిన్నారు ఇట్టి కార్యక్రమంలో ఒగ్గు వెంకట్రాములు, రియజుద్దీన్, కెంచే నరేందర్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, జట్ల ఆనంద్ కుమార్, నరేందర్ గౌడ్, రెహ్మాన్ ఖాన్, వెంకటాపురం రాము గౌడ్, వెంకటాపురం గోపి, కెంచే నరసింహ, వెంకటాపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎంపీ



**ఊట్కూర్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలో పాతింటి శంకర్ రెడ్డి కుమార్తె పేట అరుణమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో నారాయణపేట బిజెపి నాయకులు రతంగ్ పాండు రెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, కొల్లూరు నరసింహారెడ్డి, ఊట్కూర్ మాజీ ఎంపిటిసి దొబ్బలి హనుమంతు, బిఆర్ఎస్ నాయకులు నరసింహ గౌడ్, నరసింహారెడ్డి, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 71 దరఖాస్తుల స్వీకరణ

**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 71 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ్ రావు లతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
15 జులై 2025

## ప్రజావాణికి 4దరఖాస్తులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 4దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జయరాం నాయక్,తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజావాణిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ కృష్ణ కిషోర్, ఏపీవో జ్యోతి, ఏపీఎం జీవరత్నం, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి - కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకుప్రాధాన్యతనిస్తూ వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి న ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమ స్యలను పరిష్కరించా లని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. ఫిర్యాదులపై చేప ట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి, పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్య క్రమంలో వచ్చిన ఫిర్యాదుల ను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య ఆదేశించారు.సోమవారం రోజు డీఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది ఫిర్యాదులను డీఎస్పీ నల్లపు లింగయ్య స్వీకరించి పరిశీలించి సంబంధిత పోలీ స్ అధికారులతో ప్రత్య క్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యా దులను తక్షణమే పరిష్కరిం చాలని తగిన సలహాలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధిం చిన ఫిర్యాదులను సంబం ధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించా రు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు,ఎఫ్ ఐ అర్ కాఫీ ఇవ్వాలని పోలీ సు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# కేజీబీవీ టీచర్‌ను విధుల్లోంచి తొలగించాలి

### - ప్రజా సంఘాలు, పార్టీలు, విద్యార్థి సంఘాల డిమాండ్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగనూలు కేజీబీబీలో పనిచేస్తున్న సి.ఆర్.టి. ఇంగ్లీషు టీచర్ కల్యాణి విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజా సంఘాలు, పార్టీలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏప్రిల్ మాసంలో కెజిబివి నాగనూలు లో పనిచేస్తున్న సి.ఆర్.టి. ఇంగ్లీషు టీచర్ కల్యాణి విద్యార్థులను వేదిస్తున్నదని ఉపాధ్యాయు రాలిని ఎస్.పి.డి. (%ప్రాణ%) ఆఫీసుకు సరెండర్ చేసి, మళ్ళీ అదే కె.జి.బి.వి.లో పోస్టింగ్ ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అదే విధంగా నాగనూలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని స్టడీ అవర్ కు కొంచెం లేటుగా వచ్చిందని పనిష్మెంట్ కింద 3 గంటల పాటు వాష్రూం కు వెళ్ళనివ్వకుండ..కనీసం నీళ్ళు కూడా తాగనివ్వకుండ ఇబ్బంది పెడితే ఆ విద్యార్థి మనస్తాపానికి గురి అయ్యి కత్తితో చేతి కట్ చేసుకోవడం జరిగిందని అన్నారు గతంలో అమ్రాబాద్ కెజిబివిలో కూడా ఈ ఉపాధ్యాయురాలిని ఇలాగే విద్యార్థులను వేధిస్తే సస్పెండ్ చేయడం జరిగిందని అదేవిధంగా గత 2 సంవత్సరాల నుండి నాగనూలు కె జి బి వి లో ఒక స్మార్ట్ ఫోన్ మరియు ట్యాబ్ ఫోను తీసుకొని సిబ్బంది యొక్క ఫోటోలు, వీడియోలు, ఆడియో రికార్డులు చేసి అధికారులకు పంపిస్తానని తోటి ఉపాధ్యాయురాలు లను మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తానని భయ భ్రాంతులకు గురి చేసేది అని తెలిపారు. అదేవిధంగా 2024-25 బ్యాచ్ కు చెందిన విద్యార్థిని కవిత చేతిలో హారతి కర్పూరం తో కాల్చడం జరిగిందని ఇలాంటి ఉపాధ్యాయురాలు వుండటం వల్ల పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మరియు కెజిబివిలో వుండి చదువుకునే విద్యార్థులంతా పేద, మధ్యతరగతి విద్యార్థులు చాల ఇబ్బంది పడతారని, ఈమెను ఎస్.పి.డి. ఆఫీసు కు సరెండర్ చేసి తక్షణమే పెంటవెల్లి కేజీవీబ్‌కి ఇచ్చిన ఆర్డర్‌ను వెనక్కి తీసుకుని విధుల్లోంచి తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేయడం జరిగింది. విధుల్లో నుంచి తొలగించక పోతే అన్ని పార్టీలు, కుల సంఘాలు, విద్యార్థి, ప్రజా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి. ఎస్.జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ, ఎం. ఎస్.పి.జిల్లా కన్వీనర్ గూట విజయ్, పూలే అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులుకొత్తపల్లి శివ ప్రసాద్, సి.ఐ.టి.యూ. జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈ.సి.మెంబర్ పృథ్వీరాజ్, బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ, బి.ఎస్.ఎఫ్. నాయకులు రాంచందర్, బి.ఆర్.ఎస్.పి.నాయకులు నరిగే నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అందించే వినతులను తక్షణమే స్పందించి పరిష్కరించాలి : జిల్లాఅదనపు కలెక్టర్ పి అమరేందర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (77) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి అమరేందర్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రవి కుమార్, శోభా, వెంకట్, నారాయణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించకపోతే రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తాం

### - జెఎసి ఇంచార్జ్ కావలి కురుమన్న, డిఎస్‌పి అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేడు జేఏసీ నాయకులు కావాలి కురుమన్న ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి "బడి బాట "కోసం బస్సు రావాలని డిమాండ్ పై ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించుకొని ర్యాలీగా రాజీవ్ చౌక్ చేరుకొని అక్కడ నిరసన వ్యక్తం చేసి ఈ సందర్భంగా ఈ యొక్క ధర్నాకు సంఘీభావంగా మద్దతుగా దయానంద్ ముదిరాజ్, నక్క రాములు యాదవ్, డి.ఎస్.పి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బంకల ఎల్లయ్య ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లా కలెక్టర్ కి మరియు వివిధ మండలలోని ఎమ్మార్వోల కు వినతిపత్రం అందించడం జరిగింది. అయినా ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటివరకు ఎలాంటి చర్య స్పందన లేకపోవడం వలన ఈ యొక్క ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికి ప్రభుత్వం కల్పించకపోతే భవిష్యత్తులో రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా బంకల ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారు వారికి కనీస పాఠ్యపుస్తకాలు, దుస్తులు సరైన సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేవు వీటిని వెంటనే ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు, రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో 30% విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నారు, కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి మరియు ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూల్స్ తీసుకెళ్లాలి. దీన్ని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుంది చదువుపై మరింత శ్రద్ధ పెడతారు ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి కొంతమేరకు సెమి రెసిడెన్షియల్ స్కూల్స్ లా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది. కావున ఈ యొక్క డిమాండ్లను ప్రభుత్వం వెంటనే కల్పించాలి, లేకపోతే భవిష్యత్తులో రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎల్ల స్వామి చిన్నపాగ అశోక్, డిఎస్ పి నాయకులు మన్యం, నత్తి సుధాకర్, నాగరాజు, ఈశ్వర్, వెంకటయ్య ,సాయి, శ్రీని ప్రసాద్, ఎల్లస్వామి, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర సాంఘిక సంక్షేమ హాస్టల్లో మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోండి

### - హాస్టల్ వార్డెన్.వార్డెన్ తుర్యానంద్

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో మిగులు సీట్లు ఉన్నాయని కావున మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించి ఎస్సీ ఎస్టీ బీసీ లకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని. మా హాస్టల్లో మౌలిక వసతులు విద్యార్థులకు సంబంధించి అన్ని రకాలుగా ప్రభుత్వం తరపునుంచి ఏర్పాటు చేస్తున్నామని ఏ ఒక్క విద్యార్థి కూడా తగ్గకుండా అన్ని సౌకర్యాలను రా ఏర్పాటు చేసి మా హాస్టల్ నుండి మంచి విద్యార్థిగా తీర్చిదిద్దుతున్నామని . ప్రభుత్వం అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం ప్రతి ఒక్కటి విద్యార్థికి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని. టెక్నాలజీ ప్రకారంగా హాస్టల్లో విద్యార్థులు స్పోర్ట్స్ గేమ్స్ జనరల్ నాలెడ్జ్ . ఇలా అన్నిటి విషయాలపై. తెలుసుకోవడానికి టీవీ ని కూడా ఏర్పాటు చేశామని హాస్టల్ వార్డెన్ వార్డెన్ తుర్యానంద్.తెలిపారు.. సెల్ 9533504466 కావున ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. వారు తెలిపారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు



**మల్దకల్ మెజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బాలల సంరక్షణ అధికారులు హెచ్చరించారు. అదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా బడులకు పంపాలని అధికారులు సూచించారు. సోమవారం జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పాల్వాయి, ఎల్కూర్ బూడిదిపాడు, మల్దకల్ గ్రామాలలో నవీన్, నరేష్, పరుష రాముడు పాఠశాలకు వెళ్లకుండా గొర్రెల వెంబడి వెళ్తున్న సందర్భంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, జిల్లా కార్మిక సంస్థ వారు ఆపరేషన్ ముస్కాన్ 11 భాగముగా రిస్క్ చేసి గద్వాల సిడబ్ల్యుసి ముందు హాజరు పరిచారు. మండలంలో ఆయా గ్రామాలలో జిల్లా అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థుల వివరాలను సేకరించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగిన అధికారుల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ముఖ్యంగా చదువు యొక్క ప్రాముఖ్యతను గురించి తల్లిదండ్రులకు వివరించారు. మధ్యలో చదువు మానేస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయన్నది వారికి అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులను బాగా చదివి వారిని ప్రయోజకులను చేయాలన్నారు. ప్రతి విద్యార్థిలో అద్భుత ప్రతిభ దాగి ఉంటుందని, ఉన్నత చదువుల ద్వారా జీవితంలో ఉన్నతస్థానంలో స్థిరపడేలా ప్రాణాలికబద్ధంగా చదివించాలని సూచించారు. అలాగే మెకానిక్ షాపులు, కిరాణం దుకాణాలలో బడి ఈడు పిల్లలును పనిలో పెట్టుకునే వారిపై చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సయ్యద్ నాయక్ అలి,11 డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ ముమిత్ భాష, చైల్డ్ లైన్ స్టాప్ లక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ నరేష్, లత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సందర్శనలో భాగంగా సూచనలు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మన్నపురం ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ప్రతాపరెడ్డి ప్రార్థన సమయానికి హాజరు కావడం జరిగింది. పాఠశాల సందర్శన లో భాగంగా, పాఠశాలలోని "ముఖ గుర్తింపు హాజరు పై" ప్రత్యేకంగా ప్రధానోపాధ్యా యులకు మరియు ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పాఠశాలలో లాంగ్ ఆబ్సెంట్ అయినా పిల్లల వారి తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చి పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, అలాగే పాఠశాల కు వచ్చే విద్యార్థులు ప్రతి ఒక్కరూ యూనిఫామ్స్ తో రావాలని, మరియు ప్రతిరోజు ఉపాధ్యాయులు అందరూ ప్రార్థన సమయానికి రావాలని, అలాగే మధ్యాహ్న భోజనం మెనూ ఖచ్చితంగా పాటించాలని, పరిశుభ్రత మరియు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా వహించాలని, ఎప్పటికప్పుడు రికార్డ్స్ అప్డేట్ చేసుకోవాలని, ముఖ్యంగా ప్రతిరోజు ముఖ గుర్తింపు హాజరు 100% అయ్యే విధంగా చూడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీధర్ ఉపాధ్యాయులు ప్రకాష్, అస్లాం, సునీత, ఫర్హాన బేగం, సిఆర్పి నర్సింలు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడి దుర్మార్గం

**- కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీం గద్వాల జిల్లా అధ్యక్షులు.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై మరియు అకారణంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని తీన్మార్ మల్లన్న టీం గద్వాల జిల్లా అధ్యక్షుడు కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ పీర్జాదిగూడలో ఉన్నటువంటి క్యూ న్యూస్ ఆఫీస్ పై మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడి చాలా బాధాకరం ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అదేవిధంగా ప్రజల పక్షాన ఉన్నటువంటి క్యూ న్యూస్ చానల్స్ కు అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా ఈ దాడిపైన తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఈ క్యూ న్యూస్ పైన దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని, ఈ దాడికి ప్రేరేపించినటువంటి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ ని రద్దు చేయాలని కొమ్ముల ప్రవీణ్ రాజు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ దాడి ఘటనలో క్యూ న్యూస్ కూ తమ బాధలు చెప్పుకోవడానికి వచ్చిన బాధితులు కూడా గాయపడ్డారని,గాయపడిన వారికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి బాధితులను పరామర్శించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఇకముందు రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర సభ్యులు భావన,విజయ యాదవ్ ,సునీత, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం

**- కృష్ణానది నిండుకుండలా పారుతున్న రిజర్వాయర్లు చెరువులు ఎందుకు నింపడం లేదు...**

**- అధికారుల నిర్లక్ష్యంపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఫైర్...**



**మక్తల్ మేజర్ న్యూస్** రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...సంగంబండ రిజర్వాయర్ నుండి కుడి ఎడమ కాలువలకు నీరు ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు.జూన్ నుండి జూలై నెల గడుస్తున్నా కానీ రైతులు నారుమడి పోసుకొని నారు వేసుకోవాలంటే ఇప్పటికీ నీరు లేక పంట వేసుకోవాలా వద్దా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోటి చేప పిల్లలను రిజర్వాయర్లలో వేశామని మత్స్యకారులకు ఇప్పటివరకు రిజర్వాయర్ చెరువులలో చేప పిల్లలను ఎందుకు వదిలేయడం లేదని తప్పు పట్టారు. జూరాల ప్రాజెక్ట్ నిండుకుండలా ఉన్నా ఆ నీటిని వడిసిపట్టి డ్యాములు నింపి కాలువల ద్వారా చెరువులకు పంపి రైతులకు పంటలు పండే విధంగా ఎందుకు నీరు పంపు చేయడం లేదని,అన్నారు. అమరచింతకు నేటి వరకు సాగునీరు అందలేదని ప్రతి ఏడాది జూలై నెల వచ్చేసరికి రైతులకు కాలువల ద్వారా చెరువులను నింపి నీరందించే విధానాన్ని మేము పాటించామని రెండు లక్షల ఎకరాల సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. డిపిఆర్ లేకుండా కొడంగల్ కు నీరు ఎలా తీసుకుపోతారని అది కూడా పాత పంపుల ద్వారానే నీరు తరలిస్తే సహించబోమని హెచ్చరించారు. రాబోయే రెండు మూడు రోజులలో కాలువల ద్వారా నీరు వదిలి చెరువులు నింపాలని రైతులకు నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లలో ఒక వర్గానికి మాత్రమే ఇస్తున్నారని అన్ని వర్గాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో మక్తల్ నియోజక వర్గంలో వైయస్సార్ హయాలో 49 వేల ఇండ్లు ఇచ్చామని గుర్తు చేశారు.వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడం శుభ పరిణామం అని మక్తల్ అభివృద్ధికి నాంది పలకాలని రాబోయే రోజుల్లో మక్తల్ లో మెడికల్ కళాశాలను స్థాపించాలన్నారు.జూరాల ప్రాజెక్టు వద్ద గేట్ల రూపులు తెగిపోయేదాకా అధికారులు మొద్దు నిద్ర ఎందుకు ఉన్నారని ఇలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. లోయర్ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో 250 మెగా వాట్స్ విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందని రైతులకు సక్రమంగా విద్యుత్తును అందించలేకపోతున్నారన్నారు. కొడంగల్ కు నీరు తరలించాలని చూస్తున్నారని అదే జరిగితే మన ప్రాంతంలో ఉన్న రైతాంగం మనగడ కష్టమని రైతులు కష్టాల పాలవుతారని గుర్తు చేశారు. చేశారు రైతులను కాపాడుకునే బాధ్యత మనదేనని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలో అధిక ఎరువుల కొరత, రైతు బీమా వంటి కార్యక్రమాలు ఆగిపోయాయని దీనిపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ కొందరికి మాత్రమే కొమ్ముకాస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో వారికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి గ్రామాలను శుభ్రపరుస్తున్నారన్నారు. గురుకులాలను కూడాకూడా పటిష్టం చేసి విద్యని నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని నెపంతో రైతుబంధు వేసి రెండుసార్లు వేయకుండా ప్రజలను మోసం చేసి 6 గ్యారంటీలను ఎందుకో అమలుపరచలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్ బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంతు, మహిపల్ రెడ్డి,జుట్ల శంకర్, అన్వర్ హుస్సేన్ మహ్మద్ ,మనాన్,బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు జూరాల నిండిన.. పర్దిపూర్ రిజర్వాయర్ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నింపలే..

**- అధికారుల అసమర్థతకు నిదర్శనం - 3 రోజులలో పూక చెట్టు వాగుకు నీటిని విడుదల చేయాలి**

**- బిజెపి నేతల ఆగ్రహం**



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్.** ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు జూరాల వరద జలాలతో నిండిన ఇప్పటికి ఇరిగేషన్ శాఖ అధికారుల అసమర్థత వల్ల నేటికీ పరిధి పూర్ రిజర్వాయర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టు లను నింపలేదని బిజెపి జిల్లా నాయకులు నంబిరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ కురువ రమేష్ లు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జూరాలకు వరద వచ్చి 50 రోజులు అవుతున్న బ్యాక్ వాటర్ ను పంపుల ద్వారా ఎత్తిపోసి పర్దిపూర్ రిజర్వాయర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను నింపకపోవడంతో దేవరకద్ర, చిన్నచింతకుంట మండలంలోని ఊక చెట్టు వాగు తో పాటు చెరువులు ఒట్టిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం జూరాల కు వరద నీరు రాగానే పంపుల ద్వారా పర్దిపూర్ రిజర్వాయర్ ను నింపి ఊక చెట్టు వాగుకు నీటిని విడుదల చేసేవారని కానీ ప్రస్తుతం జూరాలకు వరద నీరు చేరుకున్న ఇప్పటివరకు పరిధిపూర్ రిజర్వాయర్ ను నింపకపోవడం ఇరిగేషన్ శాఖ అధికారుల వైఫల్యమే కారణమన్నారు ఒక పక్క సకాలంలో వర్షాలు కురవక వేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఊక చెట్టు వాగులోకి సాగునీటిని విడుదల చేస్తే సమీప బోర్లు లో భూగర్భ జలాలు పెరిగి సాగు త్రాగునీరు కష్టాలు తొలిగేవన్నారు.వరద జలాలను సకాలంలో వాడుకోలేని అసమర్థ నీటిపారుదల అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.మూడు రోజులలో ఊక చెట్టు వాగులోకి నీటిని వదలాలని లేనిపక్షంలో చిన్న చింతకుంట, దేవరకద్ర మండలాల రైతుల పక్షాన బిజెపి ఆందోళన చేపడుతూ సీసీ కుంట తహసిల్దార్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యులు నరసింహా యాదవ్,జలీల్, లంకాల రవి,వికాస్ నరసింహ, బుక్క మైను,మధు పాల్గొన్నారు.

## దళితుల భూములు లాక్కోవడం సరికాదు - మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్.** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వం లో మహబూబ్ నగర్ మండల పరిధిలోని ఎనుగొండ శివార్ సర్వే నెంబర్ 431 432 433/3 లో దశాబ్దాలుగా తాత ముత్తాతల తరాల నుండి సేద్యం చేసుకుంటున్నా భూములను అర్ధంతరంగా వచ్చి అటవీ అధికారులు ప్రభుత్వానికి చెందిన అని చెబుతూ లాక్కోవడం సరికాదని అది దళితుల పొట్ట కొట్టడం అని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధర్నా చౌక్ లో బాధిత రైతులతో కలిసి దీక్ష చెయ్యడం జరిగింది. ఈ దీక్ష కు రాజు భాయ్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వారి టీమ్ తో వచ్చిదీక్ష లో కూర్చున్న వారికి పూల మాలలు వేసి దీక్ష ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష కు సంపూర్ణ మద్దతు తెలిపి, వారి న్యాయమైన డిమాండ్స్‌ను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిదంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ హాజరై, వారి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మల్లెపోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ హాయంలో దళితులకు భూములు పంచడం జరిగిందని, అట్టి భూములను అకస్మాత్తుగా అటవీ భూములుగా చూపుతూ అధికారులు దళిత భూములు లాక్కోవడం సమంజసం కాదని, రికార్డులు పరిశీలించి దళితులకు న్యాయం చేయాలని ఆయన స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ అర్బన్ మండల పరిధిలో ని భూములు సర్వే నెంబర్ 431,433,433/1 లలో దాదాపు 25 ఎకరాల భూమిని దళితులు సాగుచేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. అట్టి భూమి ని ఫారెస్ట్ అధికారులు బలవంతంగా లాక్కొని మొక్కలు నాటడం అంటే ఈ రాష్ట్రం లో దళితులను అవమానపరచడమే. ఈ సందర్భంగా జిల్లా వాసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అప్పీల్ చేస్తున్నాము, ప్రభుత్వం దళితుల భూముల జోలికి రాకుండా, చట్టం తెచ్చి, దళితులకు న్యాయం చెయ్యాలి. ఆయొక్క భూములను దాదాపు 1986 కు పూర్వం నుండి మా పూర్వికులు సాగు చేసేవారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ -2006 అటవీ చట్టం ద్వారా హక్కులు కల్పించి, పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో రోజు ఒక విన్నుతా కార్యక్రమం చేసి, ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని హేచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో %ఎష్ట్ర% వెంకటయ్య, జెమినీ కృష్ణ, ఎం. నర్సిములు, ఎంపీ రాములు, మధు, సత్యం, మన్నెం,చెన్నయ్య, శంకర్, మన్నెం సుక్కమ్మ పెంటమ్మ్మ,నాగమణి మహేష్, వెంకటమ్మ, టి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్‌లన్ని పెంచే విధంగా ఒత్తిడి తేవాలని యం.పికి వినతి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాళ్ళ సురేష్ మాదిగ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వికలాంగుల పెన్షన్ రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అదే విధంగా కండర క్షినత తీవ్ర వైకాల్య వ్యాధిగ్రస్థులకు 15000 పిన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాళ్ళ సురేష్ మాదిగ మాట్లాడుతూ డికే అరుణ పార్లమెంట్ సభ్యురాలుకి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెంచుతామని ప్రభుత్వం కాల ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. పెన్షన్‌లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్‌కు దూరం అవుతారని ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలనే విషయమై ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని మహబూబ్‌నగర్ యంపి డికే అరుణను కోరారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల నాయకులు బచ్చలకూర వెంకటయ్య, దుబ్బ జంగయ్య, ప్రశాంత్, జంగయ్య, వెంకటేష్, బుచ్చయ్య నరేష్, మహేష్ పాల్గొన్నారు

## గర్భిణీలకు స్కానింగ్ సౌకర్యం ప్రారంభం

### -మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గర్భిణీలకు స్కానింగ్ సౌకర్యం కల్పించినట్లు ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు. సోమవారం గర్భిణీలకు అవసరమయ్యే ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఆసుపత్రికి రేడియాలజిస్ట్ వైద్యులు రిపోర్టు చేయడంతో స్కానింగ్ సేవలు అందుబాటులోకి తీసుకొని వచ్చామని ఆమె తెలిపారు. సోమవారం నుండి శనివారం వరకు గర్భవతులకు స్కానింగ్ సేవలు ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా యాక్సిడెంట్ లలో గాయపడిన వారికి మరియు పలు వ్యాధుల నిర్ధారణ నిమిత్తం డిజిటల్ ఎక్స్‌రే ప్రతిరోజు 80 నుంచి 90 రోగులు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేక వ్యాధి నిర్ధారణ నిమిత్తం అవసరమైన రోగులకు సిటీ స్కాన్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ప్రశాంత్ , డాక్టర్ రోహిత్, రేడియాలజిస్ట్ డాక్టర్ ఈ. ఈశ్వరి, గ్రేడ్ వన్ మెడికో సోషల్ వర్కర్స్ సి.జ్యోతి, వి. విజయలక్ష్మి, డి.బాలమ్మ, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డా. మల్లు రవి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల సంక్షేమ మే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారని అనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు మల్లు రవి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో గల ఎంపీ నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే ప్రజా నాయకుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డా: మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 30 పడకల ఆస్పత్రిలో సండే ఓపీ బంద్..?

- రోజుకు 300లకు పైగా వస్తున్న ఔట్ పేషెంట్లు
- పట్టించుకోని జిల్లా అధికారులు,లీడర్లు
- ఆస్పత్రి తీరుపై మండిపడుతున్న ప్రతి పక్ష లీడర్లు, స్థానికులు





**మద్దూర్ మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆదివారం వచ్చిందంటే ఆ ఆస్పత్రిలో ఔట్ పేషెంట్లను ఓపి చూడడం లేదని ప్రతిపక్ష నాయకులు,రోగులు, మండిపడుతున్నారు. ఏమంటే ఆదివారం డాక్టర్లు లేరని చెపుతున్నారు.ఎమర్జెన్సి డెలివరి, లేదా ఏదైన సీరియస్ కేసులు, యాక్సిడంట్ కేసులు వచ్చినా ఇటు నారాయణపేట జిల్లా ఆస్పత్రికి లేదా అటు మహాబుబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి పరుగులు పెట్టవలసిందేనని, రోగులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గత ప్రభుత్వం హయాంలో జూన్16, 2022 న రూ.4.75 లక్షల టీవీవీపి నిధులతో 30 పడకల సీహెచ్ సీ ఆస్పత్రిని అప్పటి వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రారంభించారు.కాని ఆస్పత్రికి డాక్టర్ల నియామకం చేపట్ట లేదు. నామ్ కే వాస్తె గా జిల్లా నుంచి ఒక డాక్టర్ ,ఇద్దరు నర్సులు డిప్యుటేషన్ పై వచ్చి వెళ్ళే వారు.ఎమర్జెన్సీ కేసులు వస్తే చేతులెత్తేసే వారని, బిజెపి మండల అధ్యక్షుడు శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మధ్యాహ్నం వరకు ముగ్గురు,అనంతరం ఒక డాక్టర్,స్టాప్ నర్సులు12 మంది వరకు నియమించారు. ప్రతిరోజు 200 నుండి 300 వందల వరకు ఓపీ వస్తున్నారు. డెలివరీ తప్ప సీరియస్ కేసులను వీరు తీసుకోవడం లేదని అన్నారు. నలుగురు డాక్టర్లు ప్రతి ఆదివారం ఆస్పత్రిని గాలికి వదిలి సెలవులు తీసుకోవడమేంటని, డాక్టర్ల తీరుపై ఆస్పత్రిని సందర్శించిన ప్రతి పక్ష పార్టీల లీడర్లు, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఆదివారం రోజు ఆ నలుగురు డాక్టర్లలో ఒక్కరు కూడా రాకపోవడం ఏంటని, సీరియస్ కేసులు వస్తే నమ్మి ఆస్పత్రికి వచ్చిన బీద ప్రజల ప్రాణాలు పోవాల్సిందేనా అని ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన సాయమ్మ అనే ఓ సీరియస్ పేషెంట్‌ను వారు మీడయాతో కలిసి పరమార్శించారు. డాక్టర్లు సండేలు చేసుకునేందుకు ఈ ఆస్పత్రి కట్టలేదని ఇది ప్రైవేటు ఆస్పత్రి కాదని వారు 24 గంటలు పని పనిచేసేలా సంబంధిత అధికారులు, చర్యలు చేపట్టాలని, ఇక ముందు సెలవులు పెడితే ఊరుకునేది లేదని, ప్రతిపక్ష లీడర్స్, స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

● ఇట్టి విషయంపై ఆస్పత్రి ఇంచార్జ్ డాక్టర్ పావనిని వివరణ కోరగా డాక్టర్ల కొరతతో ప్రతి ఆదివారం ఒపి చూడడం లేదని, ఆమె తెలిపారు. నూతన నియమితులైన డాక్టర్లు వచ్చాక ప్రతి ఆదివారం ఓపీ మొదలుపెడతామని అన్నారు.

## నూతన సాంకేతికతను అభ్యసించి అమలు చేసినప్పుడే భూసర్వేలు ఖచ్చితత్వం

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం-2025ను రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి తీసుకువచ్చింది.రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ తదితర ప్రక్రియల్లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఇందుకోసం లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వబడుతోందని తెలిపారు. మే 26న ప్రారంభమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ, ప్రస్తుతం తుది దశలో కీలకమైన డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ పరికరాలపై ప్రత్యేక శిక్షణ కొనసాగుతోందని తెలిపారు. సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, భూసర్వేలో డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ వంటి ఆధునిక పరికరాల వినియోగం అనివార్యమైందని పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా భూ కొలతలు అత్యంత ఖచ్చితంగా, తక్కువ సమయంలో గుర్తించడం సాధ్యమవుతుందని, ముఖ్యంగా వ్యవసాయ భూముల హద్దులు, పరిమితులను స్పష్టంగా గుర్తించి భవిష్యత్తులో తలెత్తే భూవివాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ఈ శిక్షణలో ఉపయోగించే పరికరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయగలిగినప్పుడే అసలైన నైపుణ్యం ఏర్పడుతుందని స్పష్టం చేశారు.శిక్షణ ముగిసిన అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి లైసెన్స్‌డ్ సర్వేయర్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. సర్వేయర్లు శిక్షణన సద్వినియోగం చేసుకుని లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా మారాలని సూచించారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం ఉపాధిని మెరుగుపర్చడమే కాదు, భూవివాదాల పరిష్కారానికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ ఏడీ రామ్ చందర్, మండల సర్వేయర్లు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్లమెంటు సభ్యుడు మల్లు రవి జన్మదిన వేడుక

### - శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి అందరికీ పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీప్రజాప్రతినిధులు,పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757